క్లుప్తంగా

7న కంటి వైద్యశిబిరం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఈనెల 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ అధ్యక్షుడు బి.యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకవరం వల్లభాయ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడివిజన్ ఐ కేర్ సెంటర్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు, జర్నలిస్టు ఆరోగ్యకార్డుదారులకు వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణంలోని పీఎస్ అకాడమీ, సచిన్‌స్పోర్ట్స్‌కు సంబంధించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ పులసాని శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఎస్ఐలు ఎస్‌కె సాహిద్ పాషా, ముఖేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ సతీమణి రాణి అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన వడ్లకొండ రాజు గుడిసె ఇటీవల దగ్ధమైంది. శుక్రవారం బీజేపీ మండల ఉపాధ్యక్షుడు మెండు భగవాన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సహకారంతో రూ. 5వేలు ఆర్థిసాయం అందజేశారు. ఇటీవల మృతి చెందిన మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బత్తె నర్సమ్మ కుటుంబాన్ని ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివగౌడ్, మణికుమార్, మనీష్ రెడ్డి, శంకరయ్య, సాయిలు, సిద్దిరాములు, అంజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త సంగం చంద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, శ్రీకాంత్, మార్ల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, మారగోని శివ, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మనాన్న అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కొయ్యడ సైదులు, ఎంపీటీసీ మందుల శ్రీశైలం, జంగయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నర్సింహ, బోయ దేవేందర్, భాస్కర్‌రెడ్డి,శ్రీను, కృష్ణ, భూపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నర్సింహ, శేఖర్, సంజీవరెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం ఎంపీవో పైళ్ల జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవి మామ మలిపెద్ది రాజిరెడ్డి ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ దార సైదులు, ఎండీ.ఖలీల్, మాజీ సర్పంచ్ సుధాకర్, మాధవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఎండీ అన్వర్ మాతృమూర్తి మృతి చెందింది. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

- ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని రోడ్లు
- గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు



గుంతలమయంగా మారిన మాటూర్ - వర్గూర్ రోడ్డు



కాటేపల్లి బ్రిడ్జి వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు

మోటకొండూర్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ఏళ్ల తరబడి అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. రోడ్ల మరమ్మతులు, విస్తరణ పనులు ఏళ్ల తరబడి కొనసాగుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని వర్గూర్–మాటూర్ బీటీ రోడ్డు పదేళ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డంతా దెబ్బతిని అధ్వానంగా తయారైంది. కాటేపల్లి–మోటకొండూర్ గ్రామాల మధ్య రోడ్డు గుంతలమయంగా మారింది.

కాటేపల్లి–మోత్కూర్ రోడ్డులో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ఏళ్లుగా సాగుతుండడంతో ఈ రోడ్డులో ప్రయాణం నరకంగా మారింది. మేడికుంటపల్లి, బెజ్జంకి బావి, అభిత్‌నగర్, చాకంపల్లి, చాడ, పిట్టల గూడెం గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం లేదు.

ముందుకు సాగని పనులు..

చాడ – మోటకొండూర్ వరకు డిస్ట్రిక్ మినరల్ ఫండ్ కింద గత ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేసింది. అయితే ఆ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. గ్రామీణ సడక్ యోజన్‌లో భాగం అమ్మనబోలు–కిషన్‌గూడ వరకు చేపట్టిన రోడ్డు పనులు నిలిచిపోయాయి. వర్గూర్–మాటూర్ వరకు బీటీ రోడ్డు మంజూరైన ఇంకా ఆ పనులు టెండర్ దశలోనే ఉన్నాయి. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ గుంతలమయంగా ఉండడంతో బస్సులు కూడా రావడం లేదని పలువురు వాపోతున్నారు. మండలంలోని రోడ్ల పరిస్థితిని పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



వర్గూర్–మాటూర్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– సుదగాని ఉదయ్‌కిరణ్ గౌడ్, మాటూరు

మరమ్మతులు చేపట్టాలి



మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. కంకరతేలిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– జోరుక ఎల్లేష్, బీజేపీ మండల అధ్యక్షుడు

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సునీత

యాదగిరిగుట్ట : త్వరలో జరిగే నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన, విద్యార్థి పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. 01–11–2020 నాటికి డిగ్రీ పాసైన పట్టభద్రులు డిగ్రీ సర్టిఫికెట్, ఓటర్ ఐడీకార్డు, ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సూధగాని హరిశంకర్‌గౌడ్, ఏనుగుల రాకేష్‌రెడ్డి, యాదగిరిగుట్ట, ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, పుట్ట మల్లేష్, మోటకొండూర్ మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి, యువజన నాయకులు ముక్కెర్ల సతీష్, కల్వకోలను సతీష్‌రాజ్, యువజన, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

'జిట్టా' నివాసానికి మాజీ మంత్రి హరీష్‌రావు



హరీష్‌రావును సన్మానిస్తున్న బాలకృష్ణారెడ్డి

భువనగిరి : మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం భువనగిరిలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ శివారులోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి బాలకృష్ణారెడ్డి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.కోటి నిధులతో మరుగుదొడ్లు ఇతర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు రూ.15లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, జిల్లా కోఆప్షన్ మెంబర్ జోసఫ్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఇటికాల చిరంజీవి, ప్రిన్సిపాల్ రూప పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవ సభ

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం కాంగ్రెస్ విజయోత్సవ సభను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాలెంల విద్యాసాగర్ ,దాసరి వీరలక్ష్మితో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని మానాయికుంట –జానకీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ జోసఫ్, పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి , జోజి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గ విభేదాలు..

కాంగ్రెస్ విజయోత్సవ సభలో నాయకుల వర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సభలో ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతుండగా పలువురు నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ డాం.. డాం .. అంటూ నినాదాలు చేస్తూ స్టేజీ దగ్గరకు వచ్చారు. పోలెబోయిన లింగయ్య పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ ఇవ్వడం లేదని కొంతమందికే సమాచారం ఇస్తున్నాడని ఆరోపిస్తూ అరగంట పాటు స్టేజీపై కూర్చుని లింగయ్యకు వ్యతిరేకంగా పలువురు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్ కలుగజేసుకుని త్వరలో ముఖ్య కార్యకర్తల సమావేశం పెట్టి ఇక్కడ ఉన్న సమస్యను పరిష్కరిస్తానని ఎవరూ అధైర్య పడవద్దని కార్యకర్తలను, నాయకులను సముదాయించారు.

ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ

రామన్నపేట : గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అధికారులను తాజా మాజీ సర్పంచ్‌లు, వివిధ పార్టీల నాయకులు సన్మానించారు. సిరిపురంలో ప్రత్యేక అధికారి బి.గాలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు శ్రమదానం చేశారు. మండలంలోని బాచుప్పల, ఎన్నారం గ్రామాల ప్రత్యేక అధికారిగా ఎ.శివగణేష్(డిప్యూటీ తహసీల్దార్), నీర్నెముల, శోభనాద్రిపురం గ్రామాల్లో ఎ.శ్రీనివాస్(డిప్యూటీఈఈ), బోగారం సిరిపురం గ్రామాల్లో బి.గాలయ్య(పీఆర్ ఎఈ), కొమ్మాయిగూడెం, రామన్నపేట గ్రామాలకు సి. లాల్‌బహదూర్(తహసీల్దార్), బి.తుర్కపల్లి, కుంకుడుపాములలో డి.శాంతిబాబు(వెటర్నరీ డాక్టర్), ఇస్కిళ్ల, కక్కిరేణిలలో గాదె జలేందర్‌రెడ్డి (ఎంపీడీఓ), పల్లివాడ, సూరారం గ్రామాల్లో ఎం .శ్రీధర్‌రెడ్డి(వెటర్నరీ డాక్టర్), సర్నేనిగూడెం, వెల్లంకిలలో పి.ప్రశాంత్‌రెడ్డి(ఎఈ ఆర్‌డబ్ల్యూఎస్), కొత్తగూడెం, లక్ష్మాపురంలలో ఎస్.పద్మజ, (మండల వ్యవసాయాధికారి), దుబ్బాక, మునిపంపులలో శాగంటి శైలజ(సీడీపీఓ), నిధానపల్లి, తుమ్మలగూడెంలలో వి.అంజిరెడ్డి(ఎంపీఓ), జనంపల్లి, ఉత్తటూరు గ్రామాల్లో షెహనాజ్(ఆర్ అండ్ బీ డిప్యూటీ ఈఈ)లు బాధ్యతలు స్వీకరించారు.

బొమ్మలరామారం : గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారం ప్రత్యేకాధికారులు ఆయా గ్రామాల్లో బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రం, గోవింద్‌తండా, వాలుతండాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ సరిత, బండకాడిపల్లి, జలాల్‌పూర్, తూంకుంట గ్రామాలకు వైద్యాధికారి అఖిల, మైలారం, మైలారంకిందితండా, తిరుమలగిరి గ్రామాలకు వ్యవసాయాధికారి పద్మ, పెద్దపర్వతాపూర్, రంగాపూర్‌కు ఇరిగేషన్ డీఈఈ కవిత, చౌదర్‌పల్లి, మర్యాల, పిల్లిగుండ్లతండా గ్రామాలకు ఎంపీఓ శ్రీమాలినీ, కంచల్‌తండా, కాండ్లకుంటతండాలకు ఇరిగేషన్ ఏఈ మధుసూదన్, ఫకీర్‌గూడెం, మేడిపల్లి, నాగినేనిపల్లి గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ కేబీఆర్ చారి, హాజీపూర్, మల్యాల, మైసిరెడ్డిపల్లి గ్రామాలకు మండల పశువైద్యాధికారి సునీత, చీకటిమామిడి, రామలింగంపల్లి, యావపూర్ గ్రామాలకు తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్యారారం, మునీరాబాద్, సోలిపేట్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాధవి, బోయిన్‌పల్లి, రామస్వామితండా, తిమ్మాపూర్ గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ రామరాజు, లక్ష్మితండా, నాయకునితండా, మాచన్‌పల్లి గ్రామాలకు మిషన్ భగీరథ ఏఈ సుమీత్‌ను నియమించారు.

కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు



మాట్లాడుతున్న అండెం సంజీవరెడ్డి

మోత్కూరు : పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాటిమట్లలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసే వరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చే కార్యకర్తలు, నాయకులతో కలిసి పని చేయాలని సూచించారు. అంతకు ముందు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కురుమేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, ఇటికాల చిరంజీవి, నాయిని ప్రవీణ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు తండ సత్తయ్య, సూదగాని పాండు, గుండు శ్రీను, అవిశెట్టి కిరణ్, గుండా రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహం తనిఖీ

భువనగిరిటౌన్ : పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చదువుపై దృష్టిసారించి ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు బెంచీలు బహూకరణ

ఆలేరురూరల్ : పట్టణంలోని ఎస్సీకాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపకుడు బొట్ల సంపత్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలకు మౌలిక వసతులతో పాటు నాణ్యత కల్గిన విద్యను అందించగలిగితే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వగలమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సరోజిని, అమర్‌నాథ్, మాధవ్‌రెడ్డి, కుంతల శంకర్, చంద్రయ్య, జహంగీర్, ఆంజనేయులు, శ్రీను, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని కనుముక్కల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన పాక భానుప్రకాష్ శుక్రవారం రూ. 20వేల విలువ గల డెస్క్ బెంచీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాక చంద్రయ్య, మల్లేశం, అంజిరెడ్డి, వెంకటేష్, ఐలయ్య, రాంచంద్రారెడ్డి, నర్సింహ, కిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



రామన్నపేట : ఉపాధిహామీ పథకం ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న కూలీలు, అధికారులు



బొమ్మలరామారం : కూలీలకు కేక్ తినిపిస్తున్న ఎంపీడీఓ సరిత



మోత్కూరు : దత్తప్పగూడెంలో..

రామన్నపేట : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ పున్న వెంకన్న అన్నారు. శుక్రవారం దుబ్బాక గ్రామంలో ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ ప్రవీన్‌కుమార్, టెక్నికల్‌అసిస్టెంట్‌లు సుచరిత, మధు, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తిర్మలగిరి గ్రామంలో ఉపాధిహామి కూలీలతో కలిసి ఎంపీడీఓ సరిత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీ మాలిని, ఏపీఓ శ్రీలక్ష్మి, ఈసీ పుష్ప,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రయోజనాలపై కూలీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, పాలడుగు మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గర్దాసు శోభన్, ఏపీఓ ఎస్.కరుణాకర్, టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ కె.శంకర్‌రెడ్డి, లావణ్య పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి 'దివీస్' సహకారం మరువలేనిది



విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ మల్లేష్

చౌటుప్పల్ : గ్రామాలతో పాటు విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం మరువలేనిదని మున్సిపల్ కౌన్సిలర్లు బండమీది మల్లేష్, బత్తుల రాజ్యలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో దివీస్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. అదే విధంగా రూ.1.90లక్షల విలువైన స్కూల్‌బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు కేఆర్.మాధవరెడ్డి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య జీవితం స్ఫూర్తిదాయకం

భువనగిరిటౌన్ : సామాజిక ఉద్యమ నాయకుడు బట్టు రామచంద్రయ్య జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నా రు. బట్టు రామచంద్రయ్య 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్థానిక పాత వివేర హోటల్ లో 'రాజ్యాంగ రక్షణ – పౌర సమాజపాత్ర' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. దేశ పౌరులందరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకోసం సామాజిక ఉద్యమనాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, జహంగీర్, శివలింగం, భాస్కర్, అశోక్, ఇమ్రాన్, అన్నంపట్ల కృష్ణ , బర్రె నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వలిగొండ : మండలంలోని నాగారం సమీపంలోని మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి



వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ గోపినాథ్

మోత్కూరు : వరి పంటలను చీడపీడల నుంచి కాపాడుకునేందుకు సస్యరక్షణ చర్యలు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారి తుంగ గోపినాథ్ అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో రైతు వర్రె లింగయ్య సాగు చేస్తున్న వరి పొలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా వరికి అగ్గి తెగులు వ్యాపిస్తుందన్నారు. కాండం తొలిచే పురుగు, జింకు లోప లక్షణాలు, సల్ఫైడ్ విష ప్రభావ లక్షణాలను గుర్తించి తగు నివారణ చర్యల వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పద్మ, రాములు, యాదయ్య, మాధవరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవీ కాలం ముగిసిన పాలకవర్గాలకు సన్మానం



చౌటుప్పల్ : ఎల్లగిరి సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

భువనగిరి రూరల్ : పదవీకాలం ముగిసిన మండలంలోని అనాజీపురం సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశ్‌ను శుక్రవారం ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గునుగుంట్ల కల్పన శ్రీని వాస్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైలారం వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్, కొత్తపల్లి పద్మశేఖర్, పిట్టల వెంకటేశం, శ్రీనివాస్, శ్రీని వాస్, జంగమ్మ, లక్ష్మి, అనిత, భారతమ్మ, ఏనుదూరి వెంకటేశం, అబ్దుల్లాపురం వెంకటేశం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పదవీ కాలం పూర్తి చేసుకున్న మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను శుక్రవారం పలువురు నాయకులు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, తాజా మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు కొలుకులపల్లి రవితేజ, రిక్కల సుహాసిని, యాదిరెడ్డి, సంతోష, సామ పద్మ, పద్మ, లక్ష్మిబాయి, జంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని మందనపల్లి గ్రామపంచాయతీలో గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పాండరీ, ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, వార్డు సభ్యులను పలువురు నాయకులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోముల భాస్కర్, బండి కళమ్మ, పద్మ, సంతోష్, బాలరాజు, కిషన్, లక్ష్మి, రఘునందన్, మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : పదవీకాలం ముగిసిన మండలంలోని చొల్లేరు గ్రామ మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్యను, వార్డుసభ్యులను ఆ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు సన్మానించారు. పెద్దతండా తాజా మాజీ సర్పంచ్ బాబు నాయక్, బిల్యానాయక్ తండా తాజా మాజీ సర్పంచ్ జ్యోతి, తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, వార్డు సభ్యులను సన్మానించారు.

రాజాపేట : మండల కేంద్ర గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉప సర్పంచ్ బెజుగం రాజేశ్వర్ గుప్త వార్డు సభ్యులను, కోఆప్షన్ సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇస్కిళ్ల గ్రామ పంచాయతీ ఆవరణ శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్, వార్డుసభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ బందెల యాదయ్య, ఉపసర్పంచ్ కె.నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వేణు, చంద్రశేఖర్, స్వరూప వార్డుసభ్యులు లింగయ్య, నాగేష్, సంధ్యారాణి, ముత్తమ్మ, వరమ్మ, విజయ, పిచ్చమ్మ పాల్గొన్నారు.



రాజాపేట గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు



యాదగిరిగుట్ట రూరల్ : చొల్లేరులో సర్పంచ్ బీరయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు



తుర్కపల్లి : పెద్దతండా సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు